## శ్రీనివాస్ దశదిన కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



మొర్రిశెట్టి శ్రీనివాస్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

ఆర్కే పురం, మే 15 : మహేశ్వరం నియోజకవర్గం ఆర్కే పురం డివిజన్ వాసవీకాలనీ కి చెందిన మొరిశెట్టి శ్రీనివాస్ ఈ నెల 3 న పరమపదించాడు. వాసవీ కాలనీలోని ఆయన నివాసంలో గురువారం నిర్వహించిన దశదిన కర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొని మొరిశెట్టి శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా, జిల్లెల కృష్ణారెడ్డి, నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, రామ్ నరసింహ గౌడ్, న్యాలకొండ శ్రీనివాస్ రెడ్డి, సాజిద్, పెంబర్తి శ్రీనివాస్, కొండల్ రెడ్డి, జగిని రమేష్, మంచుకొండ సురేందర్ గుప్తా, మంచుకొండ శ్రీనివాస్, పద్మా రాము, మహేందర్, శ్రీనివాస్, రాజ్ కుమార్ గుప్తా ఉన్నారు.

## మైనార్టీ గురుకులాల్లో అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

### రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్



వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్, పలువురు అధికారులు

హయత్‌నగర్, మే 15: రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా కొనసాగుతున్న మైనార్టీ గురుకులాల్లో 2025-26 అడ్మిషన్ల కోసం అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమసింగ్ సూచించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించినట్లు రంగారెడ్డి జిల్లా రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ దేవిరెడ్డి జ్యోతిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోని 9 మైనారిటీ స్కూళ్లలో 5వ తరగతి నుండి 8వ తరగతి వరకు అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నవీన్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి, రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు ప్రిన్సిపాల్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# బయట ఫ్లెక్సీలు కట్టుకుంటే తప్పేంటి

## బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం



కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ దగ్గర ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బడంగ్ పేట్, మే 15: మహేశ్వరం మండలంలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమాలకు వస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి . సబితా ఇంద్రారెడ్డి ఫ్లెక్సీలను కాంగ్రెస్ నాయకులు చింపివేయడం వివాదస్పదంగా మారింది. కాంగ్రెస్ నాయకులు నేరుగా సమావేశం మందిరం దగ్గరకు వచ్చి ఫ్లెక్సీలు తొలగించాలని డిమాండ్ చేశారు. ఫ్లెక్సీలు బయట పెట్టుకుంటే అభ్యంతరం ఏముంటుందని అధికారులు వారికి సమాధానం చెప్పారు. అవసరమైతే బయట మీరు కూడా ఫ్లెక్సీలు పెట్టుకోండి అని సమాధానమిచ్చారు. అయినా వినకుండా కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. ప్రొటోకాల్ ప్రకారం సమావేశం నిర్వహించడం లేదని తప్పుగా ఆరోపణలు చేశారు. దీంతో బీఆర్ఎస్ నాయకులకు, కాంగ్రెస్ నాయకుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఎమ్మెల్యే వస్తుంటే రోడ్లపై స్థానిక నాయకులు ఫ్లెక్సీలు ఏర్పాటుతోకాంగ్రెస్ నాయకులు కండ్లు మంట ఎక్కువైందని బీఆర్ఎస్ నాయకులు మండిపడ్డారు.

సమావేశం జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ జెండాలు కట్టడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఫ్లెక్సీలను చింపివేసి కాంగ్రెస్ నాయకులు పార్టీ జెండాలు ఎలా కడతారని మండిపడ్డారు. దీంతో ఉద్రిక్తత వాతావరణం నెలకొన్నది. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న దుర్మార్గాలపై మహేశ్వరం పోలీస్ స్టేషన్లో సింగిల్ విండో డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

### కాంగ్రెస్ నేతలకు సబితా ఇంద్రారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్

అధికారం ఉంది కదా అని కాంగ్రెస్ నాయకులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తే నడవదని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఫ్లెక్సీలు కట్టుకుంటే తప్పేముందని ఆమె అన్నారు. ఫ్లెక్సీలు చింపవలసిన అవసరం ఏముందన్నారు. చిల్లర రాజకీయాలు మానుకోవాలని ఆమె సూచించారు. కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్‌లను స్టేజ్ మీద కూర్చో పెట్టవలసిన అవసరం లేదన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌లకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రొటోకాల్ ప్రకారం స్టేజ్ పైకి పిలువ వలసిన అవసరం లేదన్నారు. పార్టీ ఏదైనా గౌరవించుకోవాల్సిన బాధ్యత ఉంది కనుకనే పిలవడం జరిగిందన్నారు. ప్రొటోకాల్ గురించి తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు.

ప్రజలకు మంచి చేయాలని ఆలోచించాలి తప్ప, చిల్లర రాజకీయాలు చేస్తే సహించేది లేదన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారని ఆమె అన్నారు.

## మంత్రి శంకుస్థాపనలు చేసిన పనులకు.. మరోసారి కార్పొరేటర్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి

మన్సూరాబాద్, మే 15: మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల శంకుస్థాపనలు చేసిన పనులకు తిరిగి మరోసారి మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి శంకుస్థాపనలు చేయడం హేయమైన చర్య అని డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి అన్నారు. డివిజన్ ఇందిరానగర్ కాలనీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఏప్రిల్ 7న మంత్రి శ్రీధర్ బాబు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారని, అందులో ఎంపీ, పలుచోట్ల ఎమ్మెల్యే, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పాల్గొన్నారని తెలిపారు. సుమారు రూ. 35 లక్షలతో నిర్మించిన అనిత నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ పనులను సైతం మంత్రి ప్రారంభించారని పేర్కొన్నారు. కమ్యూనిటీ హాల్ ని ప్రారంభించి కాలనీవాసులకు భవనానికి చెందిన తాళం చేతులు ఇవ్వకుండా కార్పొరేటర్ తన వద్దే ఉంచుకున్నాడన్నారు. మంత్రి ప్రారంభిస్తే తన కేంటి తన పంథా తనదేనంటూ తిరిగి మరోసారి అనిత నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ బుధవారం కార్పొరేటర్ ప్రారంభించారని తెలిపారు. కమ్యూనిటీ హాల్ ముందు ఏర్పాటుచేసిన శిలాఫలకంలో నగర మేయర్ పేరు లేకపోవడం చూస్తుంటే ఆయన మనస్తత్వం ఎలా ఉందో అర్థమవుతుందని తెలిపారు. ప్రొటోకాల్ పాటించకుండా వివాదాలకు కార్పొరేటర్ కేంద్ర బిందువుగా మారుతున్నారని తెలిపారు. కార్పొరేటర్ వ్యవహార శైలితో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్పొరేటర్ మాత్రం ప్రొటోకాల్ పాటించకుండా ఎదుటివారు ప్రొటోకాల్ పాటించడం లేదు.. అంటూ గగ్గోలు పెట్టడం ఆయనకు పరిపాటిగా మారిందని పేర్కొన్నారు. చేసిన శంకుస్థాపనలని తిరిగి మరోసారి చేయడం.. మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేను గౌరవించకపోవడం ఆయన ఒంటెద్దు రాజకీయ పోకడలకు నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు టంగుటూరి నాగరాజు, పోచబోయిన జగదీష్ యాదవ్, జక్కిడి రఘువీర్ రెడ్డి, చంగల్ చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.

### అభయాంజనేయ స్వామి

## వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ నిర్వాహకులు

మన్సూరాబాద్, మే 15: మన్సూరాబాద్ డివిజన్ పరిధి చిత్రసీమ కాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయ 12వ వార్షికోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి వేడుకలకు హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎల్బీనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నానని తెలిపారు.

ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు జక్కిడి మల్లారెడ్డి, నాయకులు పోచబోయిన జగదీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ రామచంద్రరావు దంపతులకు

## 'ఆదర్శ కుటుంబం' అవార్డు



రామచంద్రరావును సన్మానిస్తున్న ఎమ్మెల్సీ మధుసూదనాచారి

ఆర్కే పురం, మే 15: పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభలో అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం సందర్భంగా ప్రముఖులకు 'ఆదర్శ కుటుంబం' అవార్డు ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆదర్శ కుటుంబం అవార్డు గ్రహీతలు శోభ, డాక్టర్ రామచంద్రరావు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షుడిగా మురళీమోహన్ రాజు వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో శాసన మండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనా చారి, సినీ దర్శకులు డాక్టర్ నిట్టాల గోపాలకృష్ణ, రిటైర్డ్ జడ్జి డాక్టర్ బూర్గుల మధుసూదన్‌రావు, కార్పొరేటర్ ట్రైనర్ సర్వేపల్లి గోపికృష్ణ, కవయిత్రి డాక్టర్ రాధా కుసుమ, నిర్వాహకులు కె.మురళీమోహన్ రాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణం కూల్చివేత



అక్రమ నిర్మాణ భవనాన్ని కూల్చివేస్తున్న జీహెచ్ఎంసీ సిబ్బంది

చంపాపేట, మే 15: జీహెచ్ఎంసీ పరిధిలోని ఎల్బీనగర్ సర్కిల్- 4 లింగోజిగూడ డివిజన్ పరిధి ఎస్ విలేజ్ హోటల్ సమీపంలోని ఓ అక్రమ నిర్మాణ భవనాన్ని ఎల్బీనగర్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ డిప్యూటీ సిటీ ప్లానర్ సత్యభామ ఆధ్వర్యంలో కూల్చివేశారు. రెండు సంవత్సరాలుగా సోనోవిజన్ సంస్థ పేరుతో ఒక ఫ్లెక్సీ ఏర్పాటు చేసి సుమారు 1,500 చదరపు గజాల స్థలంలో ఓ భవనం నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఇంత పెద్ద భవన నిర్మాణ పనులు ఇక్కడ యథేచ్ఛగా కొనసాగుతున్నప్పటికీ తమకేమి పట్టనట్లుగా ఇంతకాలం వ్యవహరించిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు సుమారు 8 మాసాల క్రితం ఈ భవన నిర్మాణానికి తమ విభాగం నుంచి ఎలాంటి అనుమతులు లేవని, ఆ రోజు టౌన్ ప్లానింగ్ ఏసీబీ ప్రతాప్ కొంతమంది జీహెచ్ఎంసీ సిబ్బందితో అక్కడికి చేరుకుని ఆ భవనానికి కొన్నిచోట్ల కొన్ని రంధ్రాలు పెట్టించి చేతులు దులుపుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ మధ్యకాలంలో ఈ భవనం కూల్చాలని వీరికి ఎలాంటి ఆదేశాలు ఉన్నాయో, లేక న్యాయపరమైన ఆర్డర్లు ఏమైనా అందాయో తెలియదు కానీ, గురువారం ఉదయం సుమారు 10 గంటల సమయంలో డిప్యూటీ సిటీ ప్లానర్ సత్యభామ జీహెచ్ఎంసీ సిబ్బందితో కలిసి కొన్ని కంప్రెషర్లు, జేసీబీలతో ఈ భవనం వద్దకు చేరుకొని, సరూర్ నగర్ పోలీస్ ప్రొటెక్షన్‌తో భవనాన్ని కూల్చి వేయించారు. సుమారుగా రెండేళ్లు అటువైపు కన్నెత్తి చూడని అధికారులు ఉన్నట్టుండి హఠాత్తుగా పెద్ద బృందంగా కదిలి వచ్చి భవనాన్ని కూల్చడంలో మతలాబ్ ఏమిటో అర్థం కావడం లేదని పరిసర ప్రాంతాల ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. అంతేకాకుండా సంబంధిత విభాగం అధికారులకు అందాల్సినంత ముడుపులు అందకపోవడం మూలంగానే ఈ కూల్చివేతలు చేపట్టడం జరుగుతుందేమోనని వారు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదంటే ఇంతకాలం ఈ భవనం నిర్మాణాలు సాగుతున్న క్రమంలో అధికారులు ఏం చేశారు తేల్చి చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఈ ఈ భవనం కూల్చివేతలపై పూర్తి వివరణ ఇవ్వాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ చైన్ మెన్లు యాదగిరి, జ్ఞానేశ్వర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

### అంధ విద్యార్థులకు

## బెయిలీ ప్రెస్‌లో పాఠ్యపుస్తకాలు సిద్ధం

మలక్‌పేట, మే 15: అంధ విద్యార్థుల కోసం 2025-2026 విద్యా సంవత్సరానికి గాను పాఠశాలలు తెరిచే నాటికి బ్రెయిలీ పాఠ్యపుస్తకాలను సిద్ధం చేశామని రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ ఎండి బి .శైలజ తెలిపారు. అంధ విద్యార్థులకు సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించేందుకు అని చర్యలు తీసుకోవడం జరిగిందని, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అన్ని మీడియంలలో పాఠ్యపుస్తకాలను సిద్ధం చేసినట్లు ఆమె తెలిపారు. పాఠ్యపుస్తకాల ముద్రణకు బ్రెయిలీ ప్రెస్‌లో అధునాతనమైన ప్రింటింగ్ యంత్రాల ఏర్పాటు చేయడం జరిగిందని, ఆధునిక టెక్నాలజీతో పుస్తకాల ముద్రణ జరుగుతోందని ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలోని సంబంధిత అధికారులకు త్వరలో పాఠ్యపుస్తకాలను అందజేస్తామని ఆమె తెలిపారు. పాఠ్యపుస్తకాలు కావలసినవారు మలక్‌పేటలోని దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యాలయంలో మేనేజర్ ను సంప్రదించాలని ఆమె సూచించారు.

# శిథిలావస్థలో సరూర్‌నగర్ వెటర్నరీ హాస్పిటల్

- పెచ్చులు ఊడుతున్న స్లాబ్
- కూలేది ఖాయం.. ఎప్పుడు అనేది చెప్పలేం
- భయాందోళనలో ఉద్యోగులు



శిథిలావస్థకు చేరిన సరూర్‌నగర్ వెటర్నరీ హాస్పిటల్



స్లాబ్‌కు పెచ్చులూడుతున్న దృశ్యాలు

ఆర్కే పురం, మే 15: సరూర్‌నగర్ డివిజన్లోని వెటర్నరీ హాస్పిటల్ శిథిలావస్థకు చేరింది. ఎప్పుడు కూలుతుందో చెప్పలేని పరిస్థితి. ఎప్పుడు ఎవరిపై స్లాబ్ పెచ్చులూడి పడుతాయో అనే ఆందోళన ఉద్యోగుల్లో నెలకొంది. కొన్నిసార్లు స్లాబ్ పెచ్చులూడి అధికారుల సమీపంలో ఊడి పడుతుండడంతో భయం భయంగా బతుకు జీవుడా అంటూ కాలం వెల్లదీస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. కనీసం తాత్కాలికంగానైనా కార్యాలయాన్ని మార్చే ఆలోచన కూడా చేయకపోవడం గమనార్హం. అయితే ఇంజనీర్ అధికారులు భవనాన్ని పరిశీలించి కూలే పరిస్థితిలో ఉందని, వెంటనే దీని ఖాళీ చేయాలని సూచించారు.

మొదటగా సరూర్‌గర్ చౌడి సమీపంలో నిర్మించారు. తదానంతరం భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడ నుంచి సరూర్‌నగర్ తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న అప్పటి లయన్స్ క్లబ్ భవనంలోకి వెటర్నరీ హాస్పిటల్‌ను మార్చారు. కాలక్రమేణా అది కూడా శిథిలావస్థకు చేరింది. ప్రతిరోజు ఇక్కడకు బైరాములగూడ, కర్మన్‌ఘాట్, చంపాపేట, గడ్డి అన్నారం, కొత్తపేట, సరూర్‌నగర్, ఎల్బీనగర్, లింగోజిగూడ, ఆర్కే పురం నుంచి రోజుకు దాదాపు 50 నుంచి 60 కుక్కలను, ఆవులను వైద్యం కోసం ప్రజలు తీసుకొస్తుంటారు. భవనం శిథిలావస్థకు చేరడంతో మూడు సంవత్సరాల నుంచి స్లాబ్ పెచ్చులు ఊడుతున్నాయి. కింది భాగంలో ఇనుప సీకులు కనిపిస్తున్నాయి. భవనాన్ని పడగొట్టి ఆ స్థానంలో నూతన భవనాన్ని నిర్మించాలని వెటర్నరీ డాక్టర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రూ.50 లక్షల ఎస్టిమేషన్‌తో ప్రతిపాదనలు గతంలో సిద్ధం చేసి పంపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నూతన భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరుతున్నారు.




చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ని అకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ సీపీ సురేష్ బాబు. ఈ సందర్భంగా స్టేషన్ రికార్డులు పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

– ఎల్బీనగర్, మే 15

## రోడ్డు పనుల్లో నాణ్యత పాటించాలి



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, మే 15: ఎస్బీహెచ్ బ్యాంక్ సి కాలనీలో 15 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను గురువారం సైదాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొత్తకాపు అరుణరవీందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రోడ్డు పనులలో నాణ్యత పాటించాలని జీహెచ్ఎంసీ సిబ్బందిని ఆదేశించారు. పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ వెంకన్న, కాలనీ వాసులు యం.ఎన్ చారి, అచ్యుత రామయ్య, పండరి నాథ్, పరమేష్, కిషోర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి



అన్నోజిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం కోసం భూమి పూజలో పాల్గొన్న ఇందిరమ్మ దశరథ ముదిరాజ్, వెంకటేష్ గౌడ్

కందుకూరు, మే 15 : అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని మండల పరిధిలోని అన్నోజిగూడ పంచాయతీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాకి ఇందిరమ్మ దశరథ ముదిరాజ్, మండల యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ తెలిపారు .అన్నోజి గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక వరమన్నారు. ప్రభుత్వ పథకాలను నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆర్థిక స్థోమత లేక ఇల్లు నిర్మించుకోలేని పేదలకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నిరుపేదలకు ప్రభుత్వం కల్పించిన సదవకాశమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఢిల్లీ కృష్ణ, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షులు సుధాకర్, లబ్ధిదారులు సవిత శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వినికిడి శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వనస్థలిపురం, మే 15 : వినికిడి, మాట వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వినికిడి వైద్యులు డాక్టర్ గంజి శ్రీలత కోరారు. హియర్ వెల్, స్పీచ్ సంస్థ ఆధ్వర్యంలో నేటి నుంచి ఈ నెల 19 వరకు ఈ శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. పనామా డబుల్‌రోడ్‌లో ఉన్న సంస్థ క్లీనిక్‌లో ఉదయం 11గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఉంటుందన్నారు. ఉచితంగా వినికిడి, మాట పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మందులు అందజేయడంతోపాటు సబ్సిడీపై వినికిడి పరికరాలను పంపిణీ చేస్తామన్నారు. వినికిడి సమస్యను ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఆమె సూచించారు. ఉచితంగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 9703235513, 9985631926 నెంబర్లలో సంప్రదించాలని ఆమె కోరారు.

## కవితను కలిసిన మహేందర్ రెడ్డి



కందుకూరు, మే 15 : బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి సామ మహేందర్ రెడ్డి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిశారు. గురువారం ఆమె ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలవడంతో పార్టీ విషయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాను చూపాలని తెలిపినట్లు మహేందర్ రెడ్డి వివరించారు. పార్టీలో చురుకుగా పాల్గొన్న నాయకులకు, కార్యకర్తలకు గుర్తింపు ఉంటుందని చెప్పారు. ఆమెను కలిసిన వారిలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించాలి

### - రంగారెడ్డి రీజనల్ మేనేజర్



అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లు, నిర్వాహణ సిబ్బందిని అభినందించిన రీజనల్ మేనేజర్ శ్రీలత

ఎల్బీనగర్, మే 15: ఆర్టీసీని ప్రగతి పథంలో నడిపించాలని రంగారెడ్డి రీజినల్ మేనేజర్ శ్రీలత అన్నారు. దిల్‌సుఖ్‌నగర్‌లోని హైదరాబాద్ 2 డిపోలో రంగారెడ్డి రీజినల్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లు, కండక్టర్లు, నిర్వాహణ సిబ్బందిని అభినందించి శ్రీలత ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ సరస్వతి. పర్సనల్ ఆఫీసర్ శ్రీనివాస్, కస్టమర్ రిలేషన్ మేనేజర్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

హయత్‌నగర్, మే 15 : గుర్తుతెలియని వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం సాయంత్రం వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అబ్దుల్లాపూర్మెట్ మండలం, పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలో కుంట్లూర్‌లో నర్సరీ గౌరెల్లి రోడ్డు పక్కన వేప చెట్టుకు గుర్తుతెలియని వ్యక్తి (45) టవల్ తో ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికుల సమాచారం ప్రకారం.. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు ఒంటిపై ఎరుపు రంగు టీ షర్టు, నలుపు రంగు నిక్కరు ధరించి ఉన్నాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిసిన కుటుంబ సభ్యులు, బంధువులు హయత్ నగర్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణ, సెల్ : 8712662286 లో సంప్రదించాలని కోరారు.

## హస్తినాపురం డివిజన్ అభివృద్ధికి రూ.7.50 కోట్లు



హస్తినా పురం డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్ సుజాత నాయక్

వనస్థలిపురం, మే 15 : హస్తినాపురం డివిజన్‌లోని పలు కాలనీల్లో అభివృద్ధి పనులకు రూ.7.50కోట్లు మంజూరయ్యాయని కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. అభివృద్ధి పనులు చేపట్టే ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గతంలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు డివిజన్‌లో పర్యటించారన్నారు. ఆ సందర్భంగా ఆయన దృష్టికి సమస్యలు తీసుకువెళ్లామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇన్‌చార్జి మధు యాష్కిగౌడ్ సహకారంతో నిధులు మంజూరు కావడం జరిగిందన్నారు. ఆ నిధులతో వందనపురి కాలనీ నుంచి కేకే గార్డెన్స్ వరకు వర్షపునీటి కాలువను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రజల సహకారంతో డివిజన్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు.


**PUBLIC NOTICE**

Dated: 15-05-2025

The general public is hereby informed that my client by name **Ch. ABBU MOUNIK S/o.SAMBASIVA RAO**, R/o H.No.5-9-12/1, Samrat Residential Complex, C-4, Block-a, Secretarial Road, Saifabad, Khairatabad, Hyderabad, lost his Original Sale deeds which are link documents bearing documents No. 5605/1982 and 617/1986, pertaining to Flat No. A/4, bearing GHMC No. 5-9-12/1//4, 4th floor, Samrat Complex, admeasuring 1122 Sq.Ft. with UDS of 18 Sq.Yds., Saifabad, Hyderabad, while travelling from Panama to Hayathnagar in a Auto Rickshaw on 11-05-2025. He lost his bag containing the original link documents.

It is informed to general public that my client was going to meet a pros pective purchaser to sell the above mentioned property.

This is to inform the general public and all concerned that if any person or persons have found the above lost documents, may contact the undersigned. The person who could trace or find the above Original Documents will be suitably rewarded.

**Sd/- G. Rama Chander Rao**

Advocate

H.No. 10-1-74/2, Srinivasa Nagar, Lingojiguda, Hyderabad-035.

8977882895